అంబేద్కర్ ఆశయ సాధనకు బీఆర్ఎస్ కృషి

ఎమ్మెల్యేలు పల్లా రాజేశ్వర్‌రెడ్డి, కడియం శ్రీహరి

జనగామలోని అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నినాదాలు చేస్తున్న ఎమ్మెల్యేలు కడియం, పల్లా

జనగామ చౌరస్తా, డిసెంబర్ 6 : భారత రాజ్యాంగ నిర్మాత, భారతరత్న డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ ఆశయ సాధనకు బీఆర్ఎస్ నిరంతరం కృషి చేస్తుందని జనగామ, స్టేషన్ ఘన్‌పూర్ ఎమ్మెల్యేలు డాక్టర్ పల్లా రాజేశ్వర్ రెడ్డి, కడియం శ్రీహరి అన్నారు. అంబేద్కర్ 67వ వర్ధంతి సందర్భంగా బుధవారం జిల్లా కేంద్రంలో బీఆర్ఎస్ ఆధ్వర్యంలో అంబేద్కర్ విగ్రహానికి రైతుబంధు సమితి రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ రాజయ్యతో కలిసి వారు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కడియం శ్రీహరి మాట్లాడుతూ రాజ్యాంగంలో అంబేద్కర్ పొందుపర్చిన ఆర్టికల్-3 ద్వారానే తెలంగాణ రాష్ట్రం ఏర్పాటు జరిగిందన్నారు. దేశం అభివృద్ధి చెందాలంటే చిన్న రాష్ట్రాలు ఏర్పాటు చేయాలన్న అంబేద్కర్ కలలను ఉద్యమ నేత కేసీఆర్ నిజం చేసి చూపించారని తెలిపారు. ప్రపంచంలో ఎక్కడా లేని విధంగా హైదరాబాద్ నడిబొడ్డున 125 అడుగులతో అంబేద్కర్ విగ్రహాన్ని ఏర్పాటు చేసి, నూతన సచివాలయానికి అంబేద్కర్ పేరు పెట్టిన ఘనత కేసీఆర్‌కే దక్కుతుందని పేర్కొన్నారు. అంబేద్కర్ స్ఫూర్తితో అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను ప్రవేశపెట్టి దళితుల జీవితాల్లో వెలుగులు నింపడానికి దళితబంధు పథకాన్ని అమలు చేసింది కేసీఆరే అని కొనియాడారు. రానున్న రోజుల్లో అంబేద్కర్ స్ఫూర్తిగా రాష్ట్రం మరింత అభివృద్ధి చేయడానికి కేసీఆర్ నాయకత్వంలో బీఆర్ఎస్ పనిచేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ పోకల జమున, డాక్టర్ సీహెచ్ రాజమౌళి, డాక్టర్ పీ సుగుణాకర్‌రాజు, కౌన్సిలర్లు బండ పద్మ యాదగిరిరెడ్డి, బొట్ల శ్రీనివాస్, పసుల ఏబేల్, జడ్పీటీసీలు, ఎంపీపీలు, కొమురవెల్లి దేవస్థాన మాజీ చైర్మన్ సేవెల్లి సంపత్, మాజీ కౌన్సిలర్ కన్నారపు ఉపేందర్, తిప్పారపు విజయ్, పానుగంటి ప్రవీణ్, కందుకూరి ప్రభాకర్, చిట్ల ఉపేందర్‌రెడ్డి, నరేందర్‌రెడ్డి, జగన్, ఊడ్గుల నర్సింహులు, కిష్టయ్య, బక్క లక్ష్మణ్, భాగ్య, గంగా భవాని, మల్లికాంబ పాల్గొన్నారు.

'మిగ్‌జాం'తో గజగజ..

- తుఫాన్ ప్రభావంతో చల్లబడ్డ వాతావరణం
- ఈదురు గాలులతో బయటకు రాలేకపోతున్న ప్రజలు
- జిల్లాలో రైతులను ఆగం చేసిన చిరుజల్లులు
- కల్లాల్లో తడిసిన ధాన్యం రాసులు
- జనగామ జిల్లాకు ఎల్లో అలర్ట్

జనగామ, డిసెంబర్ 6 (నమస్తే తెలంగాణ) : బంగాళాఖాతంలో ఏర్పడిన అల్పపీడనం.. 'మిగ్‌జాం' తుఫాన్ కారణంగా జిల్లా గజగజలాడింది. చలిగాలులతో ప్రజలు వణికిపోతున్నారు. తుఫాను ప్రభావంతో వాతావరణం ఒక్కసారిగా చల్లబడింది. బుధవారం పొద్దంతా సూర్యుడు ముఖం చాటేశాడు. బలమైన గాలులు వీయడం, ఎండ అసలే లేకపోవడంతో ప్రజలు తీవ్ర ఇబ్బంది పడ్డారు. మరోవైపు చిరుజల్లులు కురియడంతో రైతులు ఆందోళన చెందారు. వాతావరణశాఖ జనగామ జిల్లాకు ఎల్లో అలర్ట్ జారీ చేసింది. కల్లాల్లో ఉన్న ధాన్యం రాసులను కాపాడుకునేందుకు రైతులు నానా తిప్పలు పడ్డారు. చలి తీవ్రత కారణంగా వరినారు ఎదుగుదల ఆగిపోతుందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఆకాశం మబ్బుపట్టి ఉండడం, చలిగాలుల ప్రభావంతో వృద్ధులు, పిల్లలు వణికిపోయారు. జనం అత్యవసరమైతే తప్ప గడప దాడి బయటికి రాకపోవడంతో చాలాచోట్ల రోడ్లు నిర్మానుష్యంగా కనిపించాయి. ఒక్కసారిగా వచ్చే వాతావరణ మార్పులతో అనారోగ్య సమస్యలు తలెత్తుతాయని వైద్యులు చెబుతున్నారు. ముఖ్యంగా వృద్ధులు, చిన్నారులు జాగ్రత్తలు తీసుకోవాలని సూచిస్తున్నారు.

పరిసరాల పరిశుభ్రతతో వ్యాధులు దూరం

స్టేషన్‌ఘన్‌పూర్‌లో ప్రదర్శన ఇస్తున్న కళాకారులు

స్టేషన్ ఘన్‌పూర్, డిసెంబర్ 6 : పరిసరాల పరిశుభ్రతతో వ్యాధులను నియంత్రించవచ్చని, ఇందుకు ప్రజలు ముందు జాగ్రత్త చర్యలు తీసుకోవాలని కళాకారులు కోరారు. రెండు రోజులుగా వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో సాంస్కృతిక శాఖ ఆధ్వర్యంలో బుధవారం స్టేషన్‌ఘన్‌పూర్‌లో సాంస్కృతిక సారథి కళాకారులు ఆట పాటలతో ప్రదర్శన ఇచ్చారు. జిల్లా కలెక్టర్, జిల్లా పౌర సంబంధాల శాఖ ఆదేశాల మేరకు స్థానిక బస్టాండులో పాటలు, కళాప్రదర్శనలతో అవగాహన కల్పించారు. ఇంటి పరిసరాల్లో, డ్రైనేజీల్లో నీరు నిల్వ ఉంటే దోమలు విజృంభిస్తాయని తెలిపారు. డ్రైనేజీల్లో చెత్తా, చెదారం వేయడం వల్ల మురుగు నీరు పేరుకుపోయి ఈగలు, దోమలు చేరడంతో వ్యాధులు ప్రబలుతాయని కళాకారులు తెలిపారు. దీని నివారణకు పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో టీమ్ లీడర్ పిన్నమల్ల గద్దర్ సాంబయ్య, గడిపె బాలయ్య, టీ శ్రీనివాస్, బీ చిరంజీవి, ఎం సంపత్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

బీఆర్ఎస్ యూత్ నాయకుడు చిరంజీవి మృతి

చిరంజీవి (ఫైల్)

దేవరుప్పుల, డిసెంబర్ 6: రోడ్డు ప్రమాదంలో బీఆర్ఎస్ యూత్ నాయకుడు వంగాల చిరంజీవి(37) మృతి చెందాడు. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. మండలంలోని ధర్మాపురం గ్రామానికి చెందిన వంగాల చిరంజీవి బీఆర్ఎస్ పార్టీలో చురుగ్గా పనిచేస్తున్నాడు. బుధవారం దేవరుప్పుల నుంచి బైక్‌పై ధర్మాపురం వస్తున్నాడు. ఈ క్రమంలో ముందు వెళ్తున్న ట్రాక్టర్‌ను ఓవర్ టేక్ చేస్తున్న సమయంలో బైక్ అదుపు తప్పి కిందపడిపోవడంతో చిరంజీవి తలకు తీవ్ర గాయమైంది. గమనించిన స్థానికులు బాధితుడిని జనగామ ఏరియా దవఖానకు తరలించగా చికిత్స పొందుతూ మృతి చెందాడు. మృతుడికి భార్య భారతి ఉన్నారు. చిరంజీవి మృతిపై మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు ప్రగాఢ సంతాపం తెలిపారు. మరోవైపు బీఆర్ఎస్ మండల అధ్యక్షకార్యదర్శులు తీగల దయాకర్, చింత రవి, జడ్పీటీసీ పల్లా భార్గవీరెడ్డి, ఎంపీపీ బస్వ సావిత్రి, ధర్మాపురం సర్పంచ్ బజ్జూరి అశోక్, ఎంపీటీసీ లవుడ్యా ఉపేందర్, మండల నాయకులు బస్వ మల్లేష్, పల్లా సుందరరాంరెడ్డి, అనంతోజు కృష్ణమూర్తి తమ సంతాపాన్ని తెలిపారు.

పలు రైళ్ల దారి మళ్లింపు..

కాజీపేట, డిసెంబర్ 6 : వరంగల్, చింతలపల్లి రైల్వేస్టేషన్‌లతో పాటు ఇతర ప్రాంతాల్లో జరుగుతున్న మూడోలైన్ ఇంటర్‌లాంకింగ్, లాన్ ఇంటర్ లాకింగ్ పనుల కారణంగా వరంగల్ మీదుగా రాకపోకలు సాగించే పలు రైళ్లను దారి మళ్లించినట్లు రైల్వే అధికారులు అధికారులు తెలిపారు. త్రివేంద్రం-న్యూఢిల్లీ- త్రివేంద్రం మధ్య నడిచే (12625/12626) కేరళ ఎక్స్‌ప్రెస్ రైళ్లను ఈ నెల 16, 17వ తేదీల్లో కాజీపేట, సికింద్రాబాద్, గుంతకల్, పాల్కాడ్, కట్‌పాడ్ మీదుగా దారి మళ్లించనున్నట్లు తెలిపారు. తరుణవెల్లి-బిలాస్‌పూర్ మధ్య నడిచే (22620) బిలాస్‌పూర్ సూపర్ ఫాస్ట్ రైలును ఈ నెల 17న కట్‌పాడ్, పాల్‌ఘట్, గుంతకల్, సికింద్రాబాద్, కాజీపేట మీదుగా నడుపనున్నారు. బిలాస్‌పూర్-ఎర్నాకులం మధ్య నడిచే రైలు నంబర్ (22815) ఎర్నాకులం సూపర్‌ఫాస్ట్ రైలును ఈ నెల 17న కాజీపేట, సికింద్రాబాద్, గుంతకల్ రైల్వేస్టేషన్ల మీదుగా, కోబ్రా-కొచ్చివెల్లి మధ్య నడిచే రైలు(22647)ను ఈ నెల 13, 16వ తేదీన, కొచ్చివెల్లి-కోబ్రా మధ్య నడిచే (22648) కొచ్చివెల్లి సూపర్‌ఫాస్ట్ రైలును ఈ నెల 11, 14న రేణిగుంట, దోర్నాచలం, కాచిగూడ, నిజామాబాద్, ముద్కేడ్, నాగపూర్ మీదుగా దారి మళ్లించి నడుపుతున్నారు. అదే విధంగా విశాఖపట్నం- లోకమాన్య తిలక్ టర్మినల్ మధ్య నడిచే ఎల్‌టీటీ సూపర్‌ఫాస్ట్ రైలును ఈ నెల 7, 9 నుంచి 17వ తేదీ వరకు, లోకమాన్య తిలక్ టర్మినల్ రైల్వేస్టేషన్- విశాఖపట్నం మధ్య నడిచే రైలును ఈ నెల 10 నుంచి 18 వరకు విజయవాడ, పెగడపల్లి, సికింద్రాబాద్ మీదుగా, ముంబై-భువనేశ్వర్-ముంబై మధ్య నడిచే (11019/11020) కోణార్క్ ఎక్స్‌ప్రెస్‌ను ఈ నెల 16, 17వ తేదీల్లో సికింద్రాబాద్, పెగడపల్లి, విజయవాడల మీదుగా, హైదరాబాద్- శాలిమార్ (18046) రైలును పెగడపల్లి, సికింద్రాబాద్ మీదుగా నడుపుతున్నట్లు తెలిపారు.

గుర్తు తెలియని వాహనం ఢీకొని వ్యక్తి మృతి

రఘునాథపల్లి డిసెంబర్ 6: గుర్తు తెలియని వాహనం ఢీకొని ఒకరు అక్కడిక్కడే మృతి చెందిన ఘటన మండల కేంద్రంలోని గ్యాస్ గోదాము సమీపంలో బుధవారం చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. బీహార్ రాష్ట్రంలోని జోధన్‌బిఘా గ్రామానికి చెందిన మితిలేష్ (32) రెండు నెలల క్రితం బతుకుదెరువు కోసం మండల కేంద్రానికి వచ్చాడు. రూపా ఆగ్రోస్ ఇండస్ట్రీలో హమాలీగా పనిచేస్తూ జీవనం సాగిస్తున్నాడు. ఈ క్రమంలో మిల్లులో పనిచేసి బుధవారం సాయంత్రం హైవేపై గల టీకొట్టులో చాయ్ తాగి వెళ్లి వస్తుండగా వరంగల్ నుంచి హైదరాబాద్ వైపు వెళ్తున్న గుర్తు తెలియని వాహనం ఢీకొనడంతో అక్కడికక్కడే మృతి చెందాడు. విషయం తెలుసుకున్న ఎస్సై రఘుపతి ఘటనాస్థలాన్ని పరిశీలించారు. మృతదేహాన్ని పోస్టుమార్టం కోసం జనగామ ఏరియా దవాఖానకు తరలించి కేసు నమోదు దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు. సీసీ పుటేజీ ఆదారంగా వాహనాన్ని గుర్తించే పనిలో పోలీసులు ఉన్నారు.

చికిత్స పొందుతూ చిరువ్యాపారి మృతి

భీమదేవరపల్లి, డిసెంబర్ 6 : మండలంలోని కొత్తపల్లి గ్రామానికి చెందిన చిరువ్యాపారి మహ్మద్ రాజ్‌మహ్మద్ (47) హైదరాబాద్‌లోని గాంధీ దవాఖానలో చికిత్స పొందుతూ మృతి చెందాడు. పోలీసుల కథనం ప్రకారం.. రాజ్‌మహ్మద్ టీవీఎస్ ఎక్స్‌ఎల్‌పై గ్రామాల్లో తిరుగుతూ కోడిగుడ్లు అమ్మేవాడు. ఈ నెల 3వ తేదీన కొత్తపల్లికి ద్విచక్రవాహనంపై వెళ్తుండగా అదుపు తప్పి కిందపడ్డాడు. బీపీతో పాటు ఫిట్స్ రావడంతో అక్కడున్న వాళ్లు తాళం చెవి చేతిలో పెట్టినా ఫలితం లేకుండా పోయింది. దీంతో కుటుంబసభ్యులకు సమాచారం అందించి రాజ్‌మహ్మద్‌ను ముల్కనూరులోని ప్రైవేట్ ఆస్పత్రికి తరలించారు. అతడి పరిస్థితి విషమంగా ఉండడంతో హనుమకొండలోని ప్రైవేట్ దవాఖానకు తరలించారు. మెడ నరాలు చిట్లిపోయాయని వైద్యులు చెప్పడంతో వారి సూచన మేరకు హైదరాబాద్‌లోని గాంధీ హాస్పిటల్‌కు తరలించారు. అక్కడ చికిత్సపొందుతూ మృతిచెందాడు. భార్య సుల్తానా బేగం ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ముల్కనూరు ఎస్సై నంద్రు సాయిబాబు వెల్లడించారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

WANTED

jobs Apply Now!

★ప్రముఖ ప్రైవేట్ సంస్థలో పని చేయుటకు స్త్రీలు (టెలికాలర్స్), పురుషులు, రికవరి బాయ్స్, జాబ్ సోర్సింగ్ పద్ధతిలో పని చేయుటకు ANM, GNM లు కావలెను. ఆకర్షణీయమైన జీతం ఇవ్వబడును. సంప్ర: 9963415295, 9000800927.
NTW-322874

★రామకృష్ణ గ్రూప్ (AP, న్యూఢిల్లీ No.1) శ్రీమంతుల ఇండ్లలో వృద్ధుల/పేషెంట్ల సేవకు ఇంటి/వంట పని, బేబీకేర్ కొరకు M/F వర్కర్లు 12/24 గంటల డ్యూటీ కొరకు కావలెను. ఏజెంట్లకు 5 వేలు కమీషన్. వృద్ధుల/పేషెంట్ల సేవకు వర్కర్లను 24x7 మీ ఇంటికి పంపగలము. 9281452762, 9515108830.
NT-314461

★ త్రివేణి హోంకేర్, హైదరాబాద్ నందు వృద్ధులను, పేషెంట్స్‌ను చూసుకొనుటకు వర్కర్స్, నర్సులు కావలెను. ఉచిత వసతి, భోజనం. జీతం: 18K. Ph: 9160900024 / 9640400073.
NT-314356

సెప్టిక్ ట్యాంక్ క్లినర్

SepTeK

★ సెప్టిక్ ట్యాంక్ క్లినర్ నూతన సాంకేతిక పరిజ్ఞానంతో గల్ఫర్ మిషన్ ద్వారా సెప్టిక్ ట్యాంక్ క్లీన్ చేయబడును. డి.ఎస్. రావు. Cont: 9849145043, 9866584455.
NTW-315036

లోన్స్

★SBI లో ఖాతా ఉన్న ప్రభుత్వ ఉద్యోగులకు శుభవార్త. ఎటువంటి సమస్యలున్న Solve చేసి అన్ని రకాల లోన్స్ ఇప్పించబడును. సంప్రదించండి సెల్: 9493910808.
NTW-321475

CHANGE OF NAME

★ I, CHITTIMALLI BHARATHI W/o CHITTIMALLI SRIDHAR (New Name), Previously called CHITTIMELLA BHARATI (Old Name), R/o H.No. 4-5-1/D/3, Vasavi Colony, Jangaon Town and District. T.S. CHITTIMALLI BHARATHI @ CHITTIMELLA BHARATI W/o CHITTIMALLI SRIDHAR being both names are same.
NTW-000

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

4 లైన్ల బ్లాక్ అండ్ వైట్ ప్రకటన కేవలం 200/- మాత్రమే
4 లైన్ల బ్లాక్ అండ్ వైట్ 4 ప్రకటనలకు కేవలం 600/- మాత్రమే
ప్రతి అదనపు లైన్‌కు 50/- మాత్రమే
ప్రకటనల విభాగం : 9182777552

HANAMKONDA	WARANAGAL
9182777563	9182777556
9182777618	9182777557
9182777213	9182777558

JAYASHANKAR BHUPALPALLY - 9182777559
MULUGU - 9182777135
MAHABUBABAD - 9182777554
JANGAON - 9182777565